మారుతీనగర్: మెట్‌పల్లిలో ఓటు వేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

పెగడపల్లి: మండలంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు బారులు తీరిన పట్టభద్రులు

ధర్మపురి: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

సారంగాపూర్: పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

ప్రశాంతంగా పోలింగ్

- జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు
- పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు
- పర్యవేక్షించిన కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్

జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ దంపతులు, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి దంపతులు

మల్లాపూర్: పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు బారులు తీరిన పట్టభద్రులు

జగిత్యాల, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో మొత్తం పట్టభద్రుల ఓటర్లు 35,281, ఉపాధ్యాయ ఓటర్లు 1769 మంది ఉండగా, 71 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని పోలింగ్ స్టేషన్-188లో కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా

కోరుట్ల: దివ్యాంగుడిని వీల్‌చైర్‌లో పోలింగ్ కేంద్రంలోకి తీసుకెళ్తున్న సిబ్బంది

కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, పురాణిపేట హైస్కూల్‌లో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఓట్లు 24,859 పోలవగా, పోలింగ్ 70.46 శాతం నమోదైంది. ఉపాధ్యాయుల ఓట్లు 1635 పోలవగా, పోలింగ్ 92.43 శాతం నమోదైంది. జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ బీ సత్యప్రసాద్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు. గురువారం రాత్రి వరకు పోలింగ్ డబ్బాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకున్నాయి.

మెట్‌పల్లి/ధర్మపురి/వెల్గటూర్/గొల్లపల్లి/పెగడపల్లి/సారంగాపూర్/కోరుట్ల/కొడిమ్యాల/ఇబ్రహీంపట్నం/మేడిపల్లి/కథలాపూర్/మల్లాపూర్, ఫిబ్రవరి 27: వెల్గటూర్ మండలంలో పట్టభద్రులు 65 శాతం, ఉపాధ్యాయ ఓట్ల పోలింగ్ 68 శాతం నమోదైంది. పెగడపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పట్టభద్రులు 71.28 శాతం, ఉపాధ్యాయ పోలింగ్ 91.66 శాతం నమోదైనట్లు తహసీల్దార్ రవీందర్ తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎస్ఐ రవికిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. సారంగాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయ ఓట్లు 11 ఉండగా 11 పోలయ్యాయి. పట్టభద్రుల ఓట్లు 528 ఉండగా 419 పోలయ్యాయి. బీర్‌పూర్ సెంటర్‌లో టీచర్స్ ఓట్లు 25 ఉండగా 24 పోలయ్యాయి. పట్టభద్రులు 595 మంది ఉండగా 437 పోలయ్యాయి. సారంగాపూర్ పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ అశోక్‌కుమార్ పరిశీలించి, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పర్యటించి పోలింగ్ వివరాలను నాయకులను అడిగి తెలుసుకున్నారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ అశోక్‌కుమార్ పరిశీలించి, పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టభద్రులు 1232 మంది, ఉపాధ్యాయులు 130 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సెక్టోరియల్ అధికారి, తహసీల్దార్ కృష్ణ చైతన్య తెలిపారు. ధర్మపురిలో డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. బుగ్గారం మండలంలో 348 మంది పట్టభద్రులు, 13 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సెక్టోరియల్ అధికారి చెప్పారు. ఇబ్రహీంపట్నంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో 476 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో 35 మంది ఉపాధ్యాయులు, పట్టభద్రులు 1464 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సెక్టోరియల్ అధికారి, మల్యాల తహసీల్దార్ మునీందర్ తెలిపారు. పోలింగ్ కేంద్రానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ వచ్చి పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మల్యాల మండలంలో పట్టభద్రులు 1956 మంది, ఉపాధ్యాయులు 35 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సెక్టోరియల్ అధికారి, తహసీల్దార్ మునీందర్ తెలిపారు. మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెట్‌పల్లి పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ అశోక్‌కుమార్ సందర్శించారు. ఓటింగ్ సరళి, బందోబస్తు ఏర్పాట్లను

కొడిమ్యాల: పోలింగ్ సరళి గురించి అధికారులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

పరిశీలించారు. మేడిపల్లి మండలంలో పట్టభద్రులు 75.45 శాతం, ఉపాధ్యాయుల ఓటింగ్ 96.15 శాతం నమోదైనట్లు తహసీల్దార్ వసంత తెలిపారు. భీమారం మండలంలో పట్టభద్రులు 75.45 శాతం, ఉపాధ్యాయుల ఓటింగ్ 100 శాతం నమోదైనట్లు తహసీల్దార్ రవికిరణ్ తెలిపారు. కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌లో పట్టభద్రులు 630, ఉపాధ్యాయులు 20 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లను తహసీల్దార్ వినోద్, ఎస్ఐ నవీన్‌కుమార్ పర్యవేక్షించారు. మల్లాపూర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో 19 మంది ఉపాధ్యాయులు, 778 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను సీఐ నిరంజన్‌రెడ్డి, తహసీల్దార్ వీర్‌సింగ్, ఎస్ఐ రాజు పరిశీలించారు.

సారంగాపూర్: మండల కేంద్రంలో..

వెల్గటూర్: ఓటు హక్కు వినియోగించుకున్న మహిళా పట్టభద్రులు

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన పట్టభద్రులు

గొల్లపల్లి: మండల కేంద్రంలో..

పట్టభద్రుల భవిత కోసం ఓటేయ్యండి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మారుతీనగర్, ఫిబ్రవరి 27: పట్టభద్రుల భవిత కోసం ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. మెట్‌పల్లి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే విధంగా ఆలోచించి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ కౌన్సిలర్లు, యూత్ నాయకులు, తదితరులున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మల్లాపూర్: మండల కేంద్రంలోని కనక సోమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

సారంగాపూర్, ఫిబ్రవరి 27: మండలంలోని పెంబట్ల దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయం జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం భక్తులతో కిటకిటలాడింది. ఆయా ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 10.30 గంటలకు స్వామి వారి రథోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో వడ్లూరి అనూష, ట్రస్ట్ ఫౌండర్ పొరండ్ల శంకరయ్య తెలిపారు. జాతరలో ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో డీఎస్పీ రఘుచందర్, జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, ఎస్ఐ దత్తాద్రితో పాటు ఆయా స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బంది బందోబస్తు చేపట్టారు. కాగా, స్వామి వారిని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ దంపతులు దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో కోడెమొక్కు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు స్వామి వారి ప్రసాదం అందించి సన్మానించారు. వారి వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తేలు రాజు, నాయకులు బండారి వెంకటేశ్, రవి, నరేశ్, లింగారెడ్డి, రవి, అరవింద్, రాజేందర్, ట్రస్ట్ ఫౌండర్ పొరండ్ల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్, ఫిబ్రవరి 27: వెంకట్రావుపేటతో పాటు మఠంవాడలోని నాగలింగేశ్వరస్వామి ఆలయాల్లో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేశారు. ఆయా ఆలయాల్లో కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మల్లాపూర్, ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని కనక సోమేశ్వర స్వామి జాతర ఉత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. జాతరకు ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగ గంగరాజం, సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణం

కథలాపూర్: పోతారంలోని లొంక రామేశ్వరస్వామి జాతరకు హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్మెడ లక్ష్మీనర్సింహరావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ

మేడిపల్లి/కథలాపూర్, ఫిబ్రవరి 27: మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల్లోని శివాలయాల్లో గురువారం శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఆయా ఆలయాల్లో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, మాజీ సర్పంచులు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, కాచర్ల సురేశ్, తౌటి తిరుపతిరెడ్డి, లక్ష్మీరాజం, మాజీ ఎంపీటీసీలు చెన్నమనేని రవీందర్‌రావు, పన్నాల లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి, మకిలి దాస్, చెన్నమనేని అజిత్‌రావు, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ హైమద్, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ మిట్టపల్లి రమేశ్‌రెడ్డి, దేశవేని కృష్ణ, భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా కొబ్బరికాయలు, బెల్లం విక్రయాలు

సారంగాపూర్, ఫిబ్రవరి 27: పెంబట్లలోని దుబ్బరాజన్న ఆలయ జాతర ఉత్సవాల్లో టెండర్‌దారులు కొబ్బరికాయలు, బెల్లం అధిక ధరకు విక్రయిస్తూ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. కొబ్బరికాయ రూ. 50, కిలో బెల్లం రూ. 100 చొప్పున విక్రయిస్తున్నారని గురువారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఆలయ మాజీ ధర్మకర్త కొండ్ర రాంచందర్ రెడ్డితో పాటు పలువురు మాజీ ధర్మకర్తలు, నాయకులు విన్నవించారు. అధిక ధరకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

'డబుల్' ఇండ్లల్లో వసతులు కల్పిస్తాం

కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల, ఫిబ్రవరి 27: డబుల్ బెడ్రూం ఇండ్లల్లో డ్రైనేజీలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సెప్టిక్‌ట్యాంక్‌లు, తాగునీటి వసతి, ఇతర సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ తెలిపారు. జగిత్యాల అర్బన్ హౌసింగ్‌కాలనీ (నూకపల్లి)లోని డబుల్ బెడ్రూం ఇండ్లల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు అడువాల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, క్యాదాసు నాగయ్య, డిష్ జగన్, కూసరి అనిల్, పంబాల రాంకుమార్, వొద్ది రామ్మోహన్‌రావు, దాసరి ప్రవీణ్, అల్లె గంగసాగర్, కూతురు రాజేశ్, జంబర్తి రాజ్‌కుమార్, పిట్ట ధర్మరాజు, గుర్రం రాము, తిరుమలయ్య, హైదర్‌పల్లి జావేద్, అహ్మద్, మహేశ్, కోటేశ్వరరావు, ఫారుక్, రాము, సుంకె మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సాయం

చిగురుమామిడి, ఫిబ్రవరి 27: రేకొండ గ్రామానికి నాగిళ్ల సదానందం తల్లి చిలకమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పూర్వ విద్యార్థులు (1992-93లో ఎస్సెస్సీ బ్యాచ్) పరామర్శించారు. వారి వంతుగా సదానందంకు కొంత నగదు సాయం చేశారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు పరశురాములు, సాగర్, తిరుపతి, ఎల్లయ్య, కొమురయ్య, లక్ష్మీపతి, సమ్మయ్య, సది ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల: విద్యార్థినుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, ఫిబ్రవరి 27: కోరుట్ల అల్లమయ్య గుట్ట వ్యవసాయ కళాశాల విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హామీ ఇచ్చారు. కాలేజీలో వసతులు లేవని, ఫ్యాకల్టీ కొరత ఉందంటూ విద్యార్థినులు రెండ్రోజుల కింద ధర్నా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం కళాశాలను ఎమ్మెల్యే సందర్శించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో మౌళిక సదుపాయాలు లేవని, ఫ్యాకల్టీ కొరత ఉందని, యూనివర్సిటీ గుర్తింపు గురించి విద్యార్థినులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలను పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేయగా, సంజయ్ కల్వకుంట్ల స్పందించారు. అఫీలీషియన్ విషయంలో పూర్తి బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అన్ని సదుపాయాలు కల్పించే ఏర్పాట్లు చేస్తానని, భయపడాల్సిన పనిలేదని భరోసా ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పేర్ల సత్యం, తదితరులు ఉన్నారు.

ఎల్వోసీ అందజేత

మారుతీనగర్, ఫిబ్రవరి 27 : కోరుట్ల పట్టణానికి చెందిన శనిగరపు శ్రీనివాస్‌కు మంజూరైన రూ.లక్ష ఎల్వోసీ పత్రాన్ని మెట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల అందజేశారు. ఎల్వోసీ మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రైతు రాజిరెడ్డికి అండగా ఉంటాం

రాజిరెడ్డిని పరామర్శిస్తున్న రెడ్డి సంఘ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రెడ్డి సంఘం నేతలు

- రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి
- జైలు నుంచి విడుదలైన రాజిరెడ్డిని పరామర్శించిన రెడ్డి సంఘం నేతలు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 27: అక్రమ కేసులో జైలుకు వెళ్లిన తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు చెందిన రైతు అబ్బడి రాజిరెడ్డి బుధవారం జైలు నుంచి విడుదలయ్యాడు. మాజీ మంత్రి కేటీఆర్ చొరవతో బెయిల్ మంజూరై, విడుదలై ఇంటికి చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు గురువారం రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, రెడ్డి సంఘం నేతలు పరామర్శించారు. రాజిరెడ్డికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అక్రమ కేసులతో రైతులను వేధించడం సరికాదని పేర్కొన్నారు. ఇక్కడ రెడ్డి సంఘం మండలాధ్యక్షుడు యేసిరెడ్డి రాంరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ పబ్బతి విజయేంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, మాట్లా మధు, మోహనరెడ్డి, రెడ్డి సంఘం నేతలు ఉన్నారు.

నేటి పొదుపే భవిష్యత్‌కు ఆర్థిక పునాది

మాట్లాడుతున్న లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ రామ్‌కుమార్

జగిత్యాల, ఫిబ్రవరి 27: ప్రతి ఒక్కరూ పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని, నేటి పొదుపే రేపటి భవిష్యత్‌కు ఆర్థిక పునాది అని లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ రామ్ కుమార్ సూచించారు. జగిత్యాల మండలం లక్ష్మీపూర్‌లో గురువారం లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరికి ఆదాయ, వ్యయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పొదుపు ప్రాముఖ్యత గురించి వివరించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు ఎవరూ స్పందించవద్దని, ఎటువంటి లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. సదస్సుకు హాజరైన మహిళలందరికీ జిల్లా లీడ్ బ్యాంక్ తరపున ఉచితంగా టిఫిన్ బాక్సులు అందజేశారు. ఇక్కడ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ కోట మధుసూధన్, ఏపీఎం గంగాధర్, సీసీలు గంగారాం, మరియా, మండల సమాఖ్య అధ్యక్షురాలు సత్తవ్వ, వీవోఏలు రాజ్యలక్ష్మి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 27: బైక్‌పై వెనక కూర్చున్న ఓ మహిళ చీర కొంగు వీల్స్‌లో చిక్కుకొని మూడు రోజుల క్రితం గాయాల పాలై చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని పోతిరెడ్డిపల్లిలో జరిగింది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. పోతిరెడ్డిపల్లికి చెందిన అంబటి అమృత (53) ఈ నెల 23న తన భర్త రాజేందర్‌తో కలిసి శివరాత్రి పండుగ సందర్భంగా వెంక టాపూర్‌కు పూజా సామగ్రి తెచ్చేందుకు కారులో వెళ్లారు. అదే సమయంలో తమ కూతురు కోనరావుపేట మండలం నిజామాబాద్ నుంచి వస్తున్నట్లు ఫోన్ రాగానే రాజేందర్ సిరిసిల్ల నుంచి తీసు కెళ్లేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో పోతిరెడ్డిపల్లికి అప్పుడే ఓ వ్యక్తి వెళ్తుండగా అతడి బైక్‌పై తన భార్య అమృతను ఎక్కించి సిరిసిల్లకు వెళ్లిపోయాడు. ఈ క్రమంలో బైక్‌పై కొంత దూరం వెళ్లాక అమృత చీర కొంగు వెనక చక్రంలో చిక్కుకొని కిందపడిపోయింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. మరో కూతురు అమెరికాలో స్థిరపడగా ఆమె గురువారం రాగా అంత్యక్రియలు పూర్తి చేశారు.

పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి.. మృత్యుఒడికి..

- పాముకాటుతో రైతు మృతి
- బీరం రాజయ్యపల్లిలో విషాదం

చొప్పదండి, ఫిబ్రవరి 27: పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లిన ఆ రైతు పాముకాటు గురై మృతిచెందాడు. ఈ విషాదకర ఘటన గురువారం మండలంలోని రాగంపేట అనుబంధ గ్రామమైన బీరం రాజయ్యపల్లిలో గురువారం చోటుచేసుకున్నది. ఎస్ఐ అనూష తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రం మల్లారెడ్డి(44)కి రాగంపేట శివారులో నాలుగెకరాల పొలం ఉన్నది. రోజువారీ మాదిరిగా మల్లారెడ్డి గురువారం తన వ్యవసాయ పొలానికి నీళ్లు పెట్టేందుకు గట్ల మీద నుంచి వెళ్తుండగా పాముకాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చొప్పదండి ప్రభుత్వ దవాఖానకు తరలించి యాంటీ ఇంజక్షన్ వేయించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన దవాఖానకు తరలిస్తుండగా మార్గం మధ్యలో నగునూరుకు చేరుకోగానే మృతి చెందాడు. మల్లారెడ్డి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అనూష తెలిపారు.

బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి27: బ్రాహ్మణుల సమస్యలను పరిష్క రించాలని భారతీయ బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రీరాంభట్ల దీపక్‌బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నగరంలోని కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ, బ్రాహ్మణ పరిషత్‌ను కార్పొరేషన్‌గా మార్చాలన్నారు. పేద బ్రాహ్మణ విద్యార్థుల ఉపకార వేతనాలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో కూలీ మృతి

ముస్తాబాద్, ఫిబ్రవరి 27 : మండలకేంద్రంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన ఒల్లెపు దేవయ్య వ్యవసాయ బావిలో మట్టి (పూడిగ) తీసి పైకి వచ్చు క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు తగిలి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒల్లెపు దేవయ్యతో పాటు మరి కొందరు వ్యవసాయ బావిలో పూడిగా తీసేందుకు వెళ్లారు. మట్టి తీసి పైకి వచ్చే క్రమంలో చివర ఉన్న ఒల్లెపు దేవయ్యకు విద్యుత్ షాక్ కొట్టడంతో తోటి కార్మికులు దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

డీపీవోను కలిసిన ఎంపీడీవో

గంగాధర, ఫిబ్రవరి 27: కరీంనగర్ జిల్లా పంచాయతీరాజ్ అధికారి జగదీశ్వర్‌ను ఎంపీడీవో దమ్మని రాము, మండల పంచాయతీ కార్యదర్శులు గురువారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీపీవోకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీని ఆవిష్కరించారు. ఇక్కడ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉన్నారు.